## తెలంగాణ ఉద్యమకారుడు రాజేశ్వర రావు మృతికి లగడపాటి సంతాపం



కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

తొలి దశ , మలి దశ తెలంగాణ ఉద్యమకారులు, పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అన్నవరపు రాజేశ్వరరావు నిన్న అర్ధరాత్రి ఖమ్మంలోని వారి నివాసంలో స్వర్గస్తులయ్యారు. ఈరోజు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మరియు వారి కుమారులు అన్నవరపు. రామకృష్ణ, అన్నవరపు శ్యాం ప్రసాద్, సోదరుని కుమారుడు అన్నవరపు విద్యాసాగర్ కు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లయన్ లగడపాటి రమేష్ చంద్. ఈ సందర్భంగా లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ తొలి మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడని, తన జీవితమంతా తెలంగాణ వాదిగా తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాడని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన మాజీ హెూం మంత్రి పి. ఇంద్రారెడ్డి కేంద్ర మాజీ మంత్రి ఆలె. నరేంద్ర ప్రొఫెసర్ జయశంకర్ లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం కు అనేకసార్లు తీసుకువచ్చి ఉద్యమ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత కూడా వారికి దక్కుతుందని అన్నారు. సుజాతనగర్ గ్రామంలో జన్మించిన అన్నవరపు రాజేశ్వరరావు జిల్లా వ్యాప్తంగా అందరికీ సురపరిచితుడని ఈ సందర్భంగా వారి ఉద్యమ సేవలను కొనియాడారు.

## మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు చెక్కులు అందజేత



కొత్తగూడెం, సెప్టెంబర్ 19(కెరటం ప్రతినిధి)

దమ్మపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఎస్సై చీమా కుటుంబానికి, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటు కారణంగా మరణించిన ఏఎస్సై శ్రీనివాసరావు కుటుంబాలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో చెక్కుల రూపంలో భద్రతా సంక్షేమ నిధి నుండి చేయూత ఫండ్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ ఆధ్వర్యంలో జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా





కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య, తుమ్మ శీను ఆధ్వర్యంలో జిఎమ్ ఆఫీస్ హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జిఎం లకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసన వీరభద్రం పాల్గొని మాట్లాడడం జరిగింది. సింగరేణి సంస్థ 2023 2024 వార్షిక సంవత్సరంలో సాధించిన వెల్లడించడం, కార్మికులకు వాటా చెల్లింపులో జాప్యం పై టీబీజీకేఎస్ నిరసన తెలియజేస్తూ మెమోరంటాలు ఇవ్వడం జరిగింది. లాభాలను

సింగరేణి సంస్థ 2023-24 సంవత్సరంలో నిర్ధారిత 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికిఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాలు అకుంఠిత దీక్షతో కృషి చేశాయి.

సింగరేణి సంస్థ అత్యధిక లాభాలు సాధించడం ఖాయమని ఉన్నతాధికారులు పదేపదే చెబుతూ వచ్చారు. కానీ ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు వాస్తవ లాభాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యం వలన కార్మికుల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి, తీవ్ర అసహనం వ్యక్తం అవుతుంది. సింగరేణి కార్మికులు తిరగబడి పోరుబాట ఎంచుకోకముందే యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం. సంస్థ పరిరక్షణకు, దేశ అభివృద్ధికి కంకణ బద్దులై బొగ్గు గని కార్మికులు పనిచేస్తున్న విషయం మీకు తెలిసిందే. కార్మికుల ఓపికను పరీక్షించకుండా ఈ నెలాఖరులోపు సాధించిన లాభాలు, లాభాల నుండి కార్మికుల వాటాగా 35% చెల్లించే విధంగా ప్రకటించాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తున్నది. యాజమాన్యం స్పందించి తగు నిర్ణయం తీసుకోని యెడల పారిశ్రామిక ప్రశాంతత దెబ్బతినే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

వాస్తవ పరిస్థితులను, కార్మికుల మనోగతాన్ని అర్థం చేసుకొని తక్షణమే మీరు దృష్టి సారించి లాభాలను వెల్లడించాలని, లాభాల వాటా 35% చెల్లింపు తేదీని కూడాప్రకటించి కార్మికులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేస్తున్నాం. సెంట్రల్ కమిటీ మెంబర్లు వసి కర్ల కిరణ్ కుమార్, కాగితపు విజయ్ కుమార్ రాసూరి శంకర్ బూర్గుల రవికుమార్, కంచర్ల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీలు అశోక్, డి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఆర్ గణేష్, తిరుపతి, సూరజ్, సూర్యనారాయణ, అరుణ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు కొనసాగించాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దారా రమేష్

కొత్తగూడెం:సెప్టెంబర్ 19(కెరటం ప్రతినిధి)

నేడు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంతమాత్రము సరికాదని, భాషాప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటులో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగానికి గుర్తుగా తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టిన ఆయన పేరు కొనసాగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దారా రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి




ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని గుర్తుచేశారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు. ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ, వారిని సముచిత రీతిలో గౌరవించుకుంటున్నామని తెలిపారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని, కాని ప్రతాప్ రెడ్డిని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యంకాదని పేర్కొన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం ఏదేని కొత్త ప్రాజెక్ట్కు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని, అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరే ఉంచాలని కోరారు. ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీలు కూడా అందుకు సహకరించాలని ఆకాంక్షించారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు

కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 11వ వార్డు చిట్టి రామవరం బానోత్ శ్రీనివాస్ నాయక్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ ఆధ్వర్యంలో జాయిన్ అవ్వగా జిల్లా అధ్యక్షుడు కె.వి.రంగా కిరణ్ యువకు కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి యువకులు ఆకర్షితులై పార్టీలో చేరడం శుభపరిణామం అని పార్టీలోకి వచ్చిన యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు,



# ప్రకృతి ఆశ్రమంలో సంస్మరణ సభ

## డా.విజేందర్ రావు, రామలక్ష్మణులు, ప్రసాద్ లకు ఘనంగా నివాళులు




కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)
వైద్య, విద్య, రాజకీయ, సేవా రంగాలలో విశేష సేవలు అందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రకృతి ఆశ్రమంలో డా.విజేందర్ రావు, గుడివాడ రామలక్ష్మణులు, జివిబి ప్రసాద్ రావుల సంస్మరణ సభ, ఆశ్రమ సలహాదారు మొక్కల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. డా.విజేందర్ రావు సమాజానికి అందించిన వైద్య, సామాజిక సేవలనుబీ రామలక్ష్మణులు అందించిన కార్మిక, రాజకీయ, సామాజిక సేవలను, జీవిబి ప్రసాద్ అందించిన విద్య, కళా సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.




ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జేబీ శౌరి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యర్రా కామేష్, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఆశ్రమం నిర్వాహకులు సుగుణ రావు, మల్లెల రామనాథం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి అధికారులు శ్రీకాంత్, రిటైర్డ్ జీఎం ఎస్ వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, సింగరేణి ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆన్తోటి, నాగేశ్వరరావు, షేక్ నబీ సాహెబ్, గౌసుద్దీన్, డాక్టర్ ప్రసన్న కుమార్, ఆనంద్, శివ, మరపాక రమేష్, గుండపునేనిసతీష్, రాజశేఖర్, తోగరు రాజశేఖర్, సైమన్, తదితరులు పాల్గొన్నారు సభకు వచ్చిన వారికి మొక్కలు రాజశేఖర్ మొక్కలను అందజేశారు.తొలత సభకులందరూ వారికి మౌనం పాటించారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రజాక్





కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)
సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ నాలా ఏరియాలో కొలువైన సిద్ధి విఘ్నేశ్వర మండపం నందు వినాయక నిమజ్జన%శీ% అనంతరం గురువారం రోజున ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ముఖ్య అతిథులుగా పాల్గొని, వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీ.కే,ఓ.సి, పి.ఓ,శ్రీరామ్ రమేష్, సివిల్ డీజిఎం, రామకృష్ణ, జి.ఎం.పర్సనల్ శివ కేశవరావు, ఎస్ఎస్ఓ వి.శ్రీనివాసరావు, డివై.పి.ఎం, మజ్జి మురళి, శ్రవణ్ కుమార్, ఉపేందర్ బాబు, అనిల్ ఏఐటీయూసీ నాయకులు వీరస్వామి,, సూర్య ప్రభ, నకరికంటి శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శిలు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, డి శంకర్ బాబు, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, ఏం.కొమరయ్య, పోశం శ్రీనివాస్, రాంబాబు, అశోక్, వై రవి, రవీందర్, నరేష్, రమేష్, శ్రీకాంత్ శర్మ, నాగ మోహన్, గుమ్మడి శ్రీనివాస్ ,కొలిపాక సత్యనారాయణ, బస్తీ వాసులు ఆర్గనైజర్స్. మైస రాజేష్, ఎర్ర వేణి అశోక్, మోతుక రాజేష్, శ్రీనివాస్, వాసు, లక్ష్మణ్, జునేద్, రిషి, దినేష్, మణికంఠ, శశాంక్, సిద్ధార్థ, వికాస్, రంజిత్, సుబ్బు, ధనుష్, తాటి చెందు, సాగర్, నారాయణ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# 28న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)
సెప్టెంబర్ 28న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతో జరిగిన సమీక్షా సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్సూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్.వి.రామారావు, జి. రామచంద్ర రెడ్డి, అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, ఆర్. విజయ్ కుమార్, మెండు రాజమల్లు పి.నాగేశ్వరరావు, చిరంజీవి రావు, బి.దేవదాస్ అంబటి రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు నెల వేతనాన్ని వితరణగా అందించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం అయన అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వరదల వల్ల రాష్ట్రంలో భారీ నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై వత్తిడి తేవాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్




కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు బూడిదగడ్డ పాఠశాల యందు స్వచ్ఛత హి రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్ ఆధ్వ ర్యంలో పాఠశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేయించి అలాగే పాఠశాలలో మొక్కల ను నాటారు. నాటిన మొక్కలకు నామకరణం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, శానిటరీ ఇన్స్పెక్టర్ చారి, అంగన్వాడి టీచర్, జవాన్ రవి, వార్డు అధికారి హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గం ఆదర్శనీయం

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**




కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ – ఉన్ – నబీ సందర్భంగా గురువారం కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద అహలే సున్నత్ వల్ జమాత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మహమ్మద్ ఎంపికయ్యాడని, ముస్లింలందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడిందని తెలిపారు. మహమ్మద్ ప్రవక్తను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే తను జన్మించిన రోజున ఆయనను స్మరించుకుంటూ మిలాద్–ఉన్–నబీ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత ముందుకెళ్ళాలని హిందువులకు భగవద్గీత, క్రిష్టియన్ లకు బైబిల్, ముస్లిం లకు ఖురాన్ బోధించేది శాంతి సందేశమేనని ఆయన అన్నారు. నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర నాయకుడు యెర్రా కామేష్ , మాజీ కౌన్సిలర్, అహలే సున్నతుల్ జమాత్ పట్టణ అధ్యక్షులు రజాక్, ప్రధాన కార్యదర్శి న్యాయవాది సాదిక్ పాషా, మైనారిటీ రాష్ట్ర నాయకులు రహీంఖురేషి, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, మొత్కూరి ధర్మారావు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖాన్,ఎండి కరీం పాషా, ఓబీసీ జిల్లా పట్టణ అధ్యక్షులు అల్లుడి.నర్సింహారావు,జయప్రకాష్, మాజీ ఎంపిటీసి కసనబోయిన భద్రం, అన్వర్, గౌస్, మాజీ కౌన్సిలర్ యూసుఫ్, కౌన్సిలర్ ధర్మారావు, దస్తగీర్, రాజశేఖర్,సురేష్,రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ మండలి బోర్డును ప్రక్షాళన చెయ్యాలి

**తెలంగాణ బిల్డింగ్ %డ% కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ డిమాండ్**




కొత్తగుడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

పోరాడి సాధించుకున్న తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును ప్రక్షాళన చేయాలని తెలంగాణా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం శేషగిరి భవన్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేర్పుల మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం లో అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సంక్షేమ మండలిని కార్మిక సంఘాల ప్రతినిధులతో పాలక మండలిని నియమించాలని సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు దారాదత్తం చేసే ఆలోచన విరమించుకోవాలని అయన కోరారు. సంక్షేమ పథకాలకు కార్మిక సంఘాల లెటర్ హెడ్ తోనే చెయ్యాలని, సహజ మరణానికి రూ. 5లక్షలకు, యాక్షడెంట్ ఇన్సూరెన్స్ రూ. 10లక్షలు, పెంచాలని వివాహ ప్రసూతి సహాయం రూ.లక్ష కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవధ్యక్షుడు ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రం లో కార్మికుల కుటుంబాలు ఆరోగ్యం పరిరక్షణ కోసం ఈఎస్ఐ హాస్పిటల్ కొత్తగూడెంలో 100 పడకలతో ఏర్పాటు చెయ్యాలి అని, లేబర్ అడ్డల వద్ద కార్మికులకు సెల్టర్ లు మరుగు దొడ్లు ఏర్పాటు చెయ్యాలి అని, కొత్తగూడెం లో డీసీల్ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జామాలయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు, నాయకులూ సీతారాములు, కృష్ణ సురేందర్ రెడ్డి నరసింహారావు చిన్నా మల్లేష్ సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జేఏసీ ఏర్పాటు



కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఉన్న ముఖ్య నాయకులతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులుగా గిద్ద. పరంజ్యోతి రావు, గౌరవ సలహాదారులుగా ఆన్తోటి.పాల్, పీకా.కృష్ణ, జిల్లా జేఏసీ చైర్మన్ గా పూల.రవీందర్, వైస్ చైర్మన్ గా కొప్పరి.నవతన్, సింగరేణి జేఏసీ గౌరవ అధ్యక్షులుగా గోనే.శ్రీకాంత్, కన్వీనర్ గా ఆన్తోటి.నాగేశ్వరరావు, జిల్లా మహిళా జేఏసీ కన్వీనర్ గా బడికల.పుష్పలత, కో కన్వీనర్ గా గంధం. కల్పన, ప్రచార కార్యదర్శిగా సైమన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బూసుమల్ల. కనకరాజు, గుడివాడ రాజేందర్ జిల్లా కోకన్వీనర్ లుగా భద్రాచలం నియోజకవర్గం అల్లాడి.పాల్ రాజ్ ,కొత్తగూడెం నియోజకవర్గం పగిడిపల్లి. శ్రీకాంత్, ఇల్లందు నియోజకవర్గం కాలే.పుల్లయ్య, పినపాక నియోజకవర్గం మందాడి. సంజీవ రాజు, అశ్వరావుపేట నియోజకవర్గం సాయి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు పరంజ్యోతి రావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మాలందర్నీ ఏకతాటిపై నడిపేందుకు ఈ జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం దేశంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చిన తీర్పు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని చెప్పిన తీరు మాలలకు అన్యాయం జరిగే విధంగా ఉంది కాబట్టి జిల్లాలో ఐక్య పోరాటాలు చేయుటకు గాను మాలలందరినీ ఐక్య పరిష్టంగాను ఈ జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న కాలంలో వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుటకు ఈ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ గా ఎన్నుకోబడ్డ పూల.రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో తనతో పాటు కొత్తగా ఏర్పడ్డ జేఏసీ కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. రానున్న కాలంలో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశ సాధనకు కృషి చేస్తానని ఏదైతే సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందో ఆ తీర్పును వెనక్కు తీసుకునే వరకు తగ్గేదే లేదని తెలంగాణ రాష్ట్రంలో వేసిన వర్గీకరణ అధ్యయన కమిటీ నో రద్దు చేసే వరకు ఐక్య పోరాటాలు చేస్తామని అదేవిధంగా మాలల్లో ఉత్తేజం తేవడానికి మాలల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టరు జితేష్ వి పాటిల్**




కొత్తగూడెం, సెప్టెంబరు19(కెరటం ప్రతినిధి)

నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఐ డిఓసి మినీ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో, జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా రంగాలను పరిగణలోకి తీసుకొని రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని చెప్పారు. రుణాల మంజూరుతో రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలు కొనుగోలు, వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అంతర్జాల సేవలు అందుబాటు లేని కారణంగా ప్రజలు పౌర సేవలతోపాటు మారుమూల గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించుటకు కార్యచరణ తయారు చేయాలని తెలిపారు.

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో బ్యాంకులు ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యాలు కేటాయించాలని ఎల్ డి ఎం కు సూచించారు. ఐ టి డి ఏ ద్వారా పెండింగ్ లో ఉన్న యూనిట్లపై మంజూరుకు చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందజేయాలని చెప్పారు. మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో గిరిజన రైతులు బ్యాంకు రుణం ద్వారా మూడు కోట్ల వ్యయంతో కోల్డ్ స్టోరేజ్ స్థాపించుకున్నారని, దానిని మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలోని రైతులు బ్యాంకు రుణాల సహాయంతో మరిన్ని కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించుకోవాలని సూచించారు. జిల్లాలోని 23 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి ప్రతి మంగళవారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నారని, ఆ సందర్భంలో అన్ని బ్యాంకులు రుణమేళాలు, రెన్యువల్సు నిర్వహించాలని, రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులు వ్యవసాయానికి ఈ ఆధునిక కాలంలో కూడా ఎద్దులను వాడుతున్నారని, వాటి ఖరీదులో మినీ ట్రాక్టర్స్, వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, ఎస్సీఈడీ కార్పొరేషన్ సంజీవరావు, ఆర్బిఐ నుంచి పృధ్వి, చీఫ్ మేనేజర్ లోన్స్ శ్రీనివాస్, ఏపీ ఏపీజీవీబీ ఆర్ ఎం, ఎం ఉదయ్, ఐటీడీఏ ఎస్ ఓ వివిఎన్ భాస్కరరావు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల సాయం

**• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రూ.10.25 కోట్ల చెక్కు అందజేత • ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో అందజేసిన సింగరేణి సీఎండీ, గుర్తింపు ,ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు**




సింగరేణి భవన్, సెప్టెంబరు 19(కెరటం ప్రతినిధి)

తెలంగాణ వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగులు తమ ఒకరోజు బేసిక్ జీతం రూ. 10.25 కోట్లను విరాళంగా ప్రకటించారు. ఈ చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు అందజేశారు. వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కె.రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి ఎం.సుభాని, జీఎం(పర్సనల్) కవితా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.